ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవం

విశాలాంధ్ర-జికే వీధి : గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అప్పలసూరి మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలని స్మరించుకుంటూ విధి నిర్వహణలో ముందుకు సాగాలన్నారు. అమరవీరులకి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అప్పలసూరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభవంతుల సదరం తక్షణమే నిర్వహించాలి

- సదరం వెబ్ సైట్‌లో అల్లూరి జిల్లాను చేర్చాలి
- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్

విశాలాంధ్ర-అరకులోయ : అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో విభిన్న ప్రతిభవంతులకు సదరం శిబిరం తక్షణమే ఏర్పాటు చేయాలని సదరం వెబ్ సైట్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లాను చేర్చాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తునది. సోమవారం అరకులోయలోని గిరిజన సంఘం భవనంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, జిల్లా ఉపాధ్యక్షులు జి బుజ్జిబాబులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు అరకు ఏరియా ఆసుపత్రిలో 290 పాడేరు జిల్లా ఆసుపత్రిలో 240 మంది స్లాట్ బుకింగ్ చేసుకున్నారని ప్రభుత్వ అధికారిక వికలాంగుల వెబ్ సైట్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లా పేరు లేకపోవడం వలన సదరం జాబితాలోవున్నా 530 మంది దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వికలాంగులకు పెన్షన్ ప్రభుత్వ సంక్షేమా పథకాలు నోచుకోవడం లేదని జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని తక్షణమే చదరం వెబ్ సైట్ సమస్య పరిష్కరించి స్లాట్ బుకింగ్ చేసుకున్నా విభిన్న ప్రతిభావంతులకు సదరం శిబిరం నిర్వహించి న్యాయం చేయాలని లేని పక్షంలో దివ్యాంగులతో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు బాలరాజు జొయ్యో మార్కండ్ పాల్గొన్నారు.

యదేచ్ఛగా నల్లబెల్లం అమ్మకాలు

అన్నవరం వారపు సంతలో దర్శనమిచ్చిన నల్ల బెల్లం ప్యాకెట్లు

విశాలాంధ్ర-చింతపల్లి : మన్య ప్రాంతంలోని వారపు సంతలలో నల్ల బెల్లం అమ్మకాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. గతంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో నియంత్రణలో నాటుసారా తయారీకి ఉపయోగించే ఈ నల్ల బెల్లం క్రయవిక్రయాలు నేడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, మరలా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖగా మారడంతో వారపు సంతలలో నల్ల బెల్లంతో పాటు అమోనియా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వీటి విక్రయాలు జోరందుకుంటే గ్రామ గ్రామాన నాటు సారా ఏరులై పారే అవకాశం లేకపోలేదని ఈ ప్రాంతీయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శుల మార్పులు, చేర్పులు

విశాలాంధ్ర-అనంతగిరి : మండల పరిధిలో 24 పంచాయతీల గాను కార్యదర్శిలను మార్పులు చేర్పులు చేసినట్లు అనంతగిరి ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు. డిడిఓ అధికారం ఉన్న పంచాయితీ కార్యదర్శి లు నూతనంగా ఏడుగురు జాయిన్ అయ్యారని మండలంలో పనిచేస్తున్న కార్యదర్శులు నలుగురు బదిలీ కాగా మిగిలిన ఇద్దరు కలిపి తొమ్మిది మంది కార్యదర్శులు ఉన్నారన్నారు. వీరిని 24 పంచాయతీలకు సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు. పాలనాపరంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా మండలంలో నూతనంగా వచ్చిన కార్యదర్శులతో సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు పంచాయతీల పరిధిలో ఏ సమస్య వచ్చినా తమకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు అని ఎంపీడీవోకుమార్ తెలిపారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో కూడా అందరూ కొత్త వ్యక్తులు వచ్చారని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆడపిల్లలకు రక్షణ ఎక్కడ? : ఎంపీపీ నీలవేణి

విశాలాంధ్ర-అనంతగిరి : ఆంధ్రప్రదేశ్‌లో ఆడపిల్లలకు రక్షణ కరువైందని అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి సోమవారం ఒక ప్రకటనలో అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ఆడపిల్లలపై ఆగడాలు అధికమయ్యాయి ఆమె పేర్కొన్నారు. దేశ రాజధానిలో సంచలనం సృష్టించిన దిశ ఘటన తర్వాత అప్పటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించేందుకు దిశ యాప్‌ను ప్రవేశపెట్టిందని అటువంటి యాప్ ను నిర్వీర్యం చేయడంతో మహిళలకు రక్షణ కరువైందని ఆమె అన్నారు.దిశా పోలీస్ స్టేషన్లను సైతం మార్పు చేయండం జరిగిందని గుర్తు చేశారు. సామాజిక బాధ్యతతో ఏర్పాటు చేసిన వ్యవస్థలను రాజకీయాలకు ఉపయోగించి వాటిని రద్దు చేయడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. రాష్ట్రంలో ఆడపిల్లలపై జరుగుతున్న ఆగడాలు రోజురోజుకీ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. బద్వేలు ఘటన అమానవీయమని తాజాగా శ్రీకాకుళం జిల్లా పలాసలో బాలికలపై అత్యాచార ఘటన ఇలా రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒకచోట ఆడపిల్లలు ఆకృత్యాలకు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మహిళల రక్షణ పై తగు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

వేగవంతంగా సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-రంపచోడవరం : సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, ఐటీడిఎ ఏపీఓ జనరల్ డిఎన్వి రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఈవారం 57 దరఖాస్తులు రావటం జరిగిందని ఆమె తెలిపారు.

151 కేజీల గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్ : సీఐ రమేష్

విశాలాంధ్ర-చింతపల్లి : అక్రమంగా గంజాయి మూటలను తరలిస్తున్న ఇద్దరినీ అరెస్టు చేసి వారి వద్ద నుంచి 151 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చింతపల్లి సీఐ రమేష్ తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం మండలంలోని అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని బలపం పంచాయితీ సుర్తిపల్లి గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులు గంజాయి మూటలు కలిగి ఉన్నట్లు అందిన పక్కా సమాచారంతో అన్నవరం ఎస్సై తమ సిబ్బందితో దాడి చేసి అక్రమ గంజాయి మూటలతో పారిపోతున్న ఇద్దరిని వెంబడించి అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు కాబడిన వ్యక్తులు బలపం పంచాయితీ సుర్తి పల్లి గ్రామానికి చెందిన మామిడి మోహన్ రావు (46), మామిడి నాగేశ్వర రావు (22)గా గుర్తించడం జరిగిందన్నారు. నిందితుల వద్ద నున్న ఆరు గోనెమూటలను పరిశీలించగా, అందులో గంజాయి ఆకు, పువ్వు, గింజలు, కొమ్మలు ఉన్న గంజాయి లభించిందన్నారు.

ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహణ

విశాలాంధ్ర-రంపచోడవరం : వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని నాలుగు పంచాయితీల ప్రజలకు వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించే విధంగా ప్రత్యేక మెడికల్ క్యాంపు గుర్తేడు ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీపీ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈనెల 22వ తారీఖున గుర్తేడు గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో గుర్తేడు. పాతకోట. ధారగడ్డ. బొడ్డగండి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో గిరిజనులకు వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేసే విధంగా ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరం ఏర్పాటు కొరకు వైద్యాధికారులు ముకేంద్ర, కృష్ణ, రాణి శిరీష, సంతోష్ లను నియమించడం జరిగిందని అదేవిధంగా ఈ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వాహన ఏర్పాట్లు పరివేక్షించాలని రంపచోడవరం ఏడిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జి. శిరీషను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు, ధారగడ్డ, పాతకోట, బొడ్డగండి పంచాయతీలకు సంబంధించిన గిరిజనులు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలని ప్రాజెక్ట్ అధికారి తెలియజేయడం జరిగింది.

సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలి



విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మండలం కొర్రా పంచాయతీ పెదపాడు పి వి టి జి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని వైసీపీ మండల నాయకుడు ఎస్ బి బాలరాజు డిమాండ్ చేశారు. ఆ గ్రామంలో సోమవారం ఆయన సందర్శించి గ్రామస్తుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీధి కాలువలు, సిసి రోడ్లు లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు మురుగు నీరు అంత వీధుల్లో నిలువ ఉండిపోతుందన్నారు. దీనివల్ల పలు రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతున్నడంతో గ్రామస్తులు అనారోగ్యాలకు గురవుతున్నారని చెప్పారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని,తక్షణమే అధికారులు స్పందించి ఆ గ్రామంలో వీధి కాలువలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

దీపావళి అమ్మకాల షాపులు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-రంపచోడవరం : దీపావళి సామాన్లు అమ్మేవారు ఈనెల 25వ తారీకు లోపు ఏడు మండలాల్లోని తాసిల్దార్ కార్యాలయాలలో లైసెన్సుల కొరకు దరఖాస్తులు సమర్పించాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ కోరారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలలో జరగబోవు దీపావళికి మందు గుండు సామాన్లు అమ్మేవారు ఈనెల 25వ తారీకు లోపు ఏడు మండలాల్లోని తాసిల్దార్ కార్యాలయాలలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె తెలిపారు. దీపావళి సామాన్లు అమ్మేవారు ఊరి చివర్లో తాసిల్దార్లు నిర్ణయించిన ప్రదేశంలో లైసెన్సులు పొందిన వారు మాత్రమే దీపావళి సామాన్లు అమ్మాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

నేటి నుంచి ఆధార్ కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-జి.కే.వీధి : 22 నుంచి 25 వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాల నిర్వహించమని కమిషనర్ నుండి ఉత్తర్వులు వచ్చాయని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. 22 నుంచి 25 వరకు కొన్ని సెంటర్లు ఇవ్వడం జరిగింది. దారకొండ, జికె వీధి వన్, రింతడా వన్, లక్కవరపు పేట, సంకాడ ఈ సెంటర్లలో 22 నుంచి 25 వరకు కూడా ఐదు నుంచి 15 సంవత్సరాలు 15 నుంచి 17 సంవత్సరాలు 18 సంవత్సరాలు దాటిన వాళ్ళకి బయోమెట్రిక్ చేయించాలంటే ఈ బయోమెట్రిక్‌కి కాకుండా మిగతా యాక్టివిటీస్ కొత్త కార్డులుగాని అప్డేషన్ కానీ చేయించు కోవచ్చన్నారు. ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది అందరూ ఈ విషయాన్ని అందరికీ తెలియజేసి మోటివేట్ చేసి వారందరినీ ఈ ఆధార్ సెంటర్‌కి రప్పించి అందరూ తప్పకుండా ఈ కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

నేర రహిత జిల్లాగా పార్వతీపురంను తీర్చి దిద్దుదాం

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సభలో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాను శాంతిభద్రతలకు మారుపేరుగా, నేరరహిత జిల్లాగా పార్వతీపురంజిల్లాను రూపుదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆకాంక్షించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పోలిస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, శాసన సభ్యులు బోనెల విజయచంద్ర ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. విధినిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించు కుంటూ జిల్లా ఎస్.పి ఎస్.వి. మాధవ్ రెడ్డితో కలిసి పుష్పగుచ్ఛంఉంచి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకోసం ప్రాణాలు త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సిబ్బందిని స్మరించు కుంటూ ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమర వీరుల సంస్కరణ దినంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు, ఎంఎల్ఏ బోనెల విజయ్‌చంద్ర, జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి, అడిషనల్ ఎస్పీ డాక్టర్ దిలీప్ కిరణ్, పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ సురాన అంకిత, దివంగత సిఐ గాంధీ సతీమణి మనోరంజని, దివంగత కానిస్టేబుల్ శ్రీరాములు సతీమణి ప్రమీళాలు, జిల్లాలోని పోలీస్ అధికారులు నివాళులు అర్పించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమరవీరులైన కీర్తిశేషులు ముద్దాడ గాంధీ, షేక్ ఇస్మాయిల్, బి శ్రీరాములు, సిహెచ్ చిరంజీవిరావు తదితర అమరవీరులకు అశ్రునయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన దివంగత సిఐగాంధీ సతీమణి మనోరంజని కి, దివంగత కానిస్టేబుల్ శ్రీరాములు సతీమని ప్రమీళలకు పదివేల రూపాయలు చొప్పున చెక్కులను కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎంఎల్ఏ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి,అదనపు ఎస్పీ, ఎంఎల్ఏలతో పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పి సురాన అంకిత, పాలకొండ డిఎస్పి ఎం రాంబాబు, ఎస్సీఎస్టీ డిఎస్పీ జి మురళీధర్, జిల్లా ఆర్మ్డు రిజర్వు డిఎస్పి ఎస్.వెంకటఅప్పారావు, ఎస్బిసిఐ జిడిబాబు, సిసిఎస్ సిఐ ఎం అప్పారావు, ఎస్బిఎక్స్ సిఐ కె.మురళీధర్, సిఐలు వి.నారాయణరావు, ఎస్ గోవిందరావు, బి.అప్పలనాయుడు, రామకృష్ణ, ఎం.చంద్రమౌళి, బి.హరి, ఆర్ఐలు కె.శ్రీరాములు, టి.శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావు, ఎస్ఐలు గోవింద, పాపయ్య, సంతోషికుమారి, రాజేష్, నీలకంఠ, సింహాచలం, అప్పలనాయుడు, ప్రయోగ మూర్తి, కళాధర్, అమ్మానారావు, రమేష్ నాయుడు, అనీష్, ప్రశాంత్, రవీంద్రరాజు తదితరులతోపాటు ఏఆర్, స్పెషల్, సివిల్ పోలీసు సిబ్బంది, హెూంగార్డులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి : ఎమ్మెల్యే

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎస్పీ మాధవరెడ్డి అధ్యక్షతన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి ఎమ్మెల్యే విజయచంద్ర అమరవీరుల కుటుంబాలకు సత్కరించారు. విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేమని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర రక్షణలో పోలీసులు పాత్ర కీలకమని ఆరోగ్యాన్ని సైతం ఫణంగా పెట్టి ఎండ, వాన, దుమ్ము, ధూళి వంటి వాటి మధ్య విధులను నిర్వహిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకొని వారి కుటుంబాలకు అంతా అండగా ఉన్నామన్న మనోధైర్యాన్ని కల్పించాల్సిన అవసరం అందరపైన ఉందని అందుకోసమే ఈ సంస్మరణ దినోత్సవం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి, అడిషనల్ ఎస్పి దిలీప్ కిరణ్, ఏఎస్పి అంకిత సురానా, డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పాల్గొన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిసిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : విజయనగరం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం పసాద్ నాడు కలిసారు. రెండు జిల్లాల కలెక్టర్లతో సమావేశాన్ని విజయనగరం జిల్లా కలెక్టరేట్లో ఆయన నిర్వహించారు. పలు అంశాలపై ఆయన మాట్లాడారు.

పెదపెంకిలో బోధవ్యాధి వ్యాప్తి చెందకుండా చర్యలు

కుంకి ఏనుగులు తెప్పిస్తా : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర-పార్వతీపురం : బలిజిపేట మండలం పెదపెంకిలో బోధవ్యాధి వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ అన్నారు. సోమవారం విజయనగరం జిల్లా గుర్ల మండలంలో అతిసార ప్రబలిన ప్రాంతాల్లో పర్యటించడానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి విజయ నగరం కలెక్టర్ కార్యాలయంలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లతోను, అధికారులతోను సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ బోధవ్యాధి వ్యాప్తి చెందకుండా పరిసరాలు పరిశుభ్రత, ఇతర ఆరోగ్య పరిస్థితుల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2016-17 సంవత్సరంలో బలిజీపేట మండలంలో పర్యటించినప్పుడు ఈసమస్య తమ దృష్టికి వచ్చిందన్నారు. కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామని చెప్పారు. గత ఏప్రిల్ నెల నుండి పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు, కాలువల శుభ్రత, తుప్పలను తొలగించడం, దోమలు నివారణ చర్యలు చేపడుతున్నా మని ఆయన వివరించారు. ఫాగింగ్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాగునీటి పథకాల వద్ద శుభ్రపరిచి క్లోరినేషన్ చేయడం జరుగుతుందని ఆయా ప్రాంతాలు సుందరంగా ఉండుటకు చర్యలు చేపడు తున్నట్లు ఆయన చెప్పారు. పెదపెంకిలో ప్రత్యేక చర్యలు చేపట్టడమే కాకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన వివరించారు. ఇటీవల స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని కూడా జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. వర్షాలు కురిసిన అనంతరం పరిసరాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కడా అనారోగ్యకర పరిస్థితులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చెప్పారు. పెదపెంకిలో 19రౌండ్లు మందులు సరఫరా చేశామని, మైక్రో ఫైలేరియా లార్వా సర్వే చేయించుటకు ప్రణాళికలు తయారుచేశామని చెప్పారు. జిల్లాలో కుంకి ఏనుగులను తీసుకువచ్చి ఏనుగుల సమస్యను పరిష్కరించాలని, రహదారులు లేని మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించుటకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఉప ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై స్పందిస్తూ సమస్యను పరిష్కారం చేస్తానని తెలియజేశారు.

డీఎస్సీ ఉచిత కోచింగ్ దరఖాస్తు గడువు పెంపు

విశాలాంధ్ర - సీతంపేట : త్వరలో వెలువడనున్న డీఎస్సీ 2024 పరీక్ష ఉచిత కోచింగ్ కు దరఖాస్తు గడువును ఈనెల 25 వ తేది వరకు పొడిగించినట్లు ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకనూ దరఖాస్తు చేసుకొని గిరిజన అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని పీవో కోరారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి తదితర సెంటర్లలో 3 నెలల పాటు ఉచితంగా శిక్షణ అందించబడును. అభ్యర్థులు jnaanabhoomi పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఇంతకు ముందు డీఎస్సీ కోచింగ్ కోసం 22.08.2024 తేదీన ఐటిడిఏ స్థాయిలో నిర్వహించిన ఆఫ్ లైన్ పరీక్ష రద్దుచేయడమైనదని, ఈ విషయాన్ని గిరిజన అభ్యర్థులు గమనించి, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

పార్వతీపురంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి

విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు

విశాలాంధ్ర-బెలగాం : అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఎఐఎస్ఎఫ్ మన్యం జిల్లా ప్రథమ మహాసభ ఘనంగా నిర్వహించారు. పార్వతీపురం పట్టణ ప్రధాన రహదారి విద్యార్థులతో ర్యాలీ జరిపి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బహిరంగ సభ నిర్వహించారు. బహిరంగ సభను ఉద్దేశించి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి. జాన్సన్ బాబు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఇక్కడ ఉన్నప్పటికీ ఉన్నత విద్య కోసం దూరపు ప్రాంతాలకు వెళ్లి అభ్యసించవలసిన పరిస్థితి ఉందన్నారు. పార్వతీపురం జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది గిరిజనులకు ఆరోగ్యాలపై పూర్తిగా అవగాహనలేక అనేకమంది బలవుతున్నారని కావున పార్వతీపురం కేంద్రంగా మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన విద్యార్థుల మృతిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్లు తక్షణమే డిమాండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై ఎఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలియజేశారు. భవిష్యత్తు పోరాటాలకి విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణం, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బి.రవికుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, ఎఐటీయుసి జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్, ఎఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.గోపినాయుడు, బి.టి.నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించేందుకు కృషి

బిటిరోడ్డు శంకుస్థాపన సభలో ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-సీతానగరం : గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన చేసి పల్లె పండుగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బోనేల విజయ్ చంద్ర తెలిపారు. సోమవారం మండలంలోని గెద్దలుప్పి ఆర్ అండ్ బి కూడలినుండి కొత్తవలస రోడ్డు వరకు బిటిరోడ్డుకు పల్లె పండుగ కార్యక్రమంలో శంకుస్థాపన చేశారు. పల్లెలు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. పల్లె పండగ కార్యక్రమాన్ని అమలుచేసి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఐదేళ్లలో 2వేలకోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గంలోపెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సీతానగరం మండలం అంటే తనకు ఎంతోమక్కువని, ఇక్కడ నాయకులు, కార్యకర్తలు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు పెంట సత్యం నాయుడు, రౌతుగోపాల్ నాయుడు, గొట్టాపు వెంకటనాయుడు, ఎంపిడిఓ త్రివిక్రమరావు, జెఈ చంద్రమౌళి,ఉపతహాసిల్దార్ ఉమామహేశ్వరరావు, వెలుగు ఏపీఎం శ్రీరాములునాయుడు, ఉపాధి ఏపిఓ భాను, సర్పంచ్ అల్లు తిరుపతినాయుడు, ఎంపిటిసి సత్యనారాయణ, నాయకులు కర్రి శంకరరావు, వాకాడ తిరుపతి, చొంగల సింహాచలం, రమేష్, కిషోర్, భాస్కరరావు, గరికయ్య, కంకణాలపల్లి అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు, గాజాపు తాతబాబు, బర్ల వెంకటరమణ, జనసేన మండల అధ్యక్షుడు పాటి శ్రీనివాసరావు, బీజేపి అధ్యక్షుడు బాలు యాదవ్, టీడీపి నాయకులు బలగ శ్రీనివాసరావు ఇజ్జాడ రాంబాబు, తెంటు వెంకట అప్పలనాయుడు, ఉడమల సూర్యనారాయణ, ఏగిరెడ్డిభాస్కరరావు, రామక్రిష్ణ నాయుడు,రెడ్డి సింహాచలం నాయుడు, సోమిరెడ్డి రమేష్,నాగభూషణరావు, శ్రీనివాసరావు, వంజరాపు గుంపస్వామినాయుడు, శ్రీరాముల నాయుడు, మూడడ్ల వెంకటనాయుడు, వాకాడ పారినాయుడు, గొట్టాపు అప్పారావు, తెంటు రామారావు,, తేలుచంద్ర శేఖర్, కొల్లి సురేష్, బొన్నాడ సత్యనారాయణ, సబ్బాన జగన్నాథం, మర్రాపు శంకరరావు, నీరస చంద్రశేఖరరావు జ్యోతి,కళ్యాణ బలరాం, పూడి శ్రీరాములునాయుడు, పరిసినాయుడు,యాళ్ల రామినాయుడు, కంద్యాన రవీంద్రనాయుడు, బలగ ధనంజయనాయుడు, బూరాడ చిరంజీవి, బొమ్మినాయిని లక్ష్మణరావు, బోను శ్రీనివాసరావు, మీసాల వెంకటరమణ, సూరిబాబు, ఎన్ సతీష్, సాయి, జక్కు పకీరునాయుడు, మర్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ బొంగు సురేష్, మర్రాపు యోగేశ్వర రావు, తాన్న గుంపస్వామి, గుప్తాదిత్య పట్నాయక్, గెద్దలుప్పి, బగ్గందొరవలస సచివాలయాల సిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యను అందించాలి : ఎంపీపీ

విశాలాంధ్ర-గంగవరం : పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా మెరుగైన విద్యను అందించాలని మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం అన్నారు. అహనాపురం గిరిజన సంక్షేమ ఉన్నత ఆశ్రమ పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించి అవసరమైన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలలో మూడు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు తగిన కృషి చేయాలన్నారు. వంటసాలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మేనును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, సర్పంచ్, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బడిదేవర కొండపై ప్రభుత్వ ప్రకటన పచ్చి అబద్ధం

- జిల్లా ఎడి ద్వందవైఖరి మానుకోవాలి
- లీజు లైసెన్స్ రద్దు చేయాలని బడిదేవర కొండ పరిరక్షణ కమిటీ డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం : బడిదేవర కొండ అక్రమ మైనింగ్ తవ్వకాలకు ఎన్ని అడ్డంకులు ఎదురైనా కార్పొరేట్ కంపెనీల పక్షాన్నే నిలుస్తామనే ఛాందసంగా ప్రభుత్వ ప్రకటనలు వున్నాయని బడిదేవర కొండ పరిరక్షణ కమిటీ సభ్యులు అన్నారు. సోమవారం పార్వతీపురం సుందరయ్య భవనంలో బడిదేవర కొండపై జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి అనుచిత ప్రకటనను ఖండిస్తూ కొండ పరిరక్షణ కమిటీ సభ్యులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ బడిదేవర కొండ అక్రమ తవ్వకాలపై 2016 సం.లో విజయనగరం జిల్లా కలెక్టర్ సమక్షంలో కొండ షెడ్యూల్ ఏరియాలో ఉన్నందున మైనింగ్ తవ్వకాలకు అనుమతులు లేవని రిజర్వ్ ఫారెస్ట్, రెవెన్యూ ఫారెస్ట్ ఉమ్మడి సర్వేలో అటవీ శాఖ రిజర్వ్ ఫారెస్ట్ దేనని, కొండ తవ్వకాలకు లైసెన్స్ రద్దు చేయాలని, కొండపై జీవనాధారం పొందుతున్న గిరిజనులకు అటవీ హక్కు చట్ట ప్రకారం పోడు పట్టాలు కూడా ఇవ్వాలని 2017లో ఆదేశించిన అధికారులు, నేడు మరల అదే కొండ తవ్వకాలకు లైసెన్స్ పునరుద్దరణ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో చట్ట ప్రకారంగా లీజు లైసెన్సు రద్దు చేసిన ప్రభుత్వం, నేడు మరల ఏ చట్ట ప్రకారంగా లైసెన్సులు ఇచ్చారో తెలపాలన్నారు. డబ్బుంటే దానికి అధికారం తోడైతే ఏదైనా సాధ్యమేనని లైసెన్స్ వ్యవహారం మరోసారి రుజువు చేసిందని తెలిపారు. జిల్లా గనులు, భూగర్భ శాఖ జిల్లా అధికారి జి. జయప్రసాద్ ప్రకటన అనుచితంగా ఉందని, కొండ మైనింగ్ తవ్వకాల విషయంలో ద్వంద వైఖరి అనుసరించడం సరైనది కాదన్నారు. కొండ రెండు భాగాలుగా లేదని ఒకే భాగంగా ఆనాటి నుండి ఈనాటి వరకు కూడా రిజర్వ్ ఫారెస్ట్ లోనే ఉన్నట్లు ఆనాడే కమిటీ నిర్ధారించిందని, నేడు అధికారులే దానిని రెండు భాగాలకు విభజించి తప్పుడు సమాచారంతో ప్రజలను నమ్మించి, మోసగించే ప్రకటనలు విడుదల చేసి కార్పొరేట్ మైనింగ్ శక్తులకు వత్తాసు పలకడం అన్యాయమని, ఈ చర్యను వెంటనే మానుకోవాలని సూచించారు. కొండ తవ్వకాల వలన మండలం మొత్తం తీవ్ర నష్టానికి గురవుతుందని, ఈనాటికి పంటలు సస్యశ్యామలంగా, ప్రకృతి అహ్లాదకంగా ఉన్నదంటే కారణం ఎత్తైన కొండలేనని, నేడు అధికారులు, నాయకులు డబ్బుకి లోబడి, ప్రజాభిప్రాయాన్ని వ్యతిరేకించి ప్రజలకు జీవనాధారంగా నిలిచిన కొండలను మైనింగ్ తవ్వకాలకు కార్పొరేట్లకు దారాదత్తత చేయడం అన్యాయమని వెంటనే మైనింగ్ లీజు లైసెన్స్ రద్దు చేయాలని, కొండ క్రాఫిక్ పనులు ఆపాలని, లేకుంటే భవిష్యత్తులో కమిటీ, ప్రజల ఉద్యమాలు మరింత ఉధృతంగా ఉంటాయని తెలిపారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు మాట్లాడుతూ ప్రకృతిని ధ్వంసం చేసే శక్తి ఏ ఒక్కదానికి లేదని, సృష్టించాలన్న దానికే

సాధ్యమని, దానిని ఎవరు కీడు చేయలేరని ప్రభుత్వం అటువంటి చర్యలకు పాల్పడితే భవిష్యత్తులో పెద్ద ఎత్తున మూల్యంకం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రజలు ఎంతో ఆరాధ్యంగా కొలిచే కొండ దేవత కొండపై కొలువై వున్నప్పటికీ అధికారులు ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా క్వారీ పనులకు అనుమతులు ఇవ్వడం, గిరిజన సంపదను కొల్లగొట్టడం అన్యాయమని మండిపడ్డారు. వెంటనే అధికార యంత్రాంగం కొండ మైనింగ్ పనులపై ఇచ్చిన లీజు లైసెన్సులను ఉపసంహరించుకోవాలని, ఎడి జయప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు ఆర్వీఎస్ కుమార్, రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. శ్రీనునాయుడు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. నర్సింగరావు, గిరిజన సంక్షేమ సంఘం కన్వీనర్ పి. రంజిత్ కుమార్, చెరువుల పరిరక్షణ కమిటీ నాయకులు వంగల దాలినాయుడు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బంటు దాసు, గిరిజన సంఘం నాయకులు కె. రామస్వామి, రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు విధి నిర్వహణలో అలసత్వం వహించరాదు

ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పారిశుధ్య నిర్వహణ సంబంధించి మున్సిపాలిటీలో గల వార్డుల్లో ప్రజలు మీపై ఫిర్యాదులు చేస్తున్నారని ఎప్పటికైనా మీరు మారకపోతే నేనే మారుతా అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పారిశుధ్య నిర్వహణ కార్మికులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి పని చేయండి సహకరిస్తా లేదంటే కఠిన చర్యలు తప్పవు అన్నారు.30వార్డుల్లో మీ పనులుకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయి అని దయచేసి అన్యధా భావించకుండా మీ పనిలో నిజాయితీగా ఉండండి శాశ్వత, ఔట్సోర్సింగ్ పారిశుధ్య మీ పనితనం బాగోలేదని ఫిర్యాదులు వస్తున్నాయి. పారిశుధ్య కార్మికులు అంటే సేవకులు అని తెలుసుకోండి నిర్లక్ష్యంగా ఉంటే తగిన మూల్యం చెల్లించడం తప్పదు నేను చెప్తుంది ఎవరైనా పెడచెవిన పెడితే వారికి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుంది. శ్రద్ధగా పని చేయండి మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురండి అలాగే తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసేందుకు ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత మీపై ఉందిన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కమిషనర్ సన్యాసిరావు సానిటరీ ఇన్స్పెక్టర్ కెవిపి రాజు, హెల్త్ ఇన్స్పెక్టర్ కే రామారావు పలువురు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

యువత సాధనే లక్ష్యంగా కష్టపడాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నేటి నిరుద్యోగ యువత సాధనే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని స్థానిక శాసనసభ్యులు విజయచంద్ర అన్నారు. సోమవారం శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో శాసన సభ్యులు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ చంద్ర మాట్లాడుతూ మన జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గాల్లో నాలుగు స్కిల్ లాబ్స్, ఒక స్కిల్ కాలేజ్ ఉన్నాయని తెలిపారు.స్కిల్ కాలేజ్ సీతంపేటలోని వై.టి.సి లో ఉందని పేర్కొన్నారు.నిరుద్యోగ యువతకు వారి అర్హతను బట్టి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణా సమయంలో వారికి ఉచిత భోజనం, వసతిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఉద్యోగం స్థాయిని బట్టి కాకుండా,ఉన్నత లక్ష్యాలు సాధించాలనే లక్ష్యంతో కష్టపడి పని చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.జీతం తక్కువ ఉన్నా, అనుభవం పెరిగితే స్థాయి, జీతం పెరుగుతాయన్నారు. స్థానికంగానే ఉద్యోగం చేయాలనే కోరిక చాలా మందికి ఉంటుందని, కానీ బైట ప్రపంచాన్ని చూడాలంటే ఉద్యోగం కోసం ఎక్కడికైనా వెళ్లాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ చలపతి రావు మాట్లాడుతూ కరోనా సమయంలో జాబ్ మేళాను నిర్వహించలేకపోయామని, ఇప్పుడు ప్రతీనెలా జాబ్ మేలాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏఉద్యోగంలోనైనా ప్రతిభ చూపిస్తే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. జిల్లా నైపుణ్యాధికారి సాయి కృష్ణ చైతన్య మాట్లాడుతూ చదువును బట్టి ఉద్యోగం, జీతం ఉంటాయని, ఎంత చిన్న ఉద్యోగం అయినా చేయండని, ప్రతిభతో పదోన్నతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈజాబ్ మేలాలో 19 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు నైపుణ్యాధికారి కంచిబాబు, కళాశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు తిరగాలి... ప్రజల ఇబ్బందులు తొలగాలి

ప్రజా సమస్యలను పరిష్కరించుకుందాం
ఆర్టీసీ సర్వీసు పునరుద్ధరణను రాజకీయం చేయొద్దు
ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు, తెదేపా నాయకుడు రాజబాబు.

విశాలాంధ్ర-చింతపల్లి : రహదారి అధ్వాన్నంగా మారడంతో నిలిపివేసిన ఆర్టీసీ సర్వీసు పునరుద్ధరణను రాజకీయం చేయొద్దని ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సేగ్గే సత్తిబాబు, తెదేపా నాయకుడు రాజబాబు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ గతంలో పెద్దగెడ్డ గ్రామం నుండి ఎర్ర బొమ్మల పంచాయతీ సాడిక, ఎర్ర బొమ్మల, పెద్దూరు మీదుగా కొండ వంచుల గ్రామం వరకు తిరిగే ఆర్టీసీ బస్సు సర్వీస్ కాలక్రమంలో రహదారి అధ్వాన్నంగా మారడంతో ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును తాత్కాలికంగా నిలిపివేశారన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో సాడిక నుండి ఎర్రబొమ్మల మీదుగా కుడుపు సింగి కూడలి వరకు రహదారిని మరమ్మత్తులు చేసి ఆర్టీసీ సర్వీసును పునరుద్ధరించాలని ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసి వినతులు సమర్పించినప్పటికీ గడచిన ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం తమ గోడు పట్టించుకోలేదన్నారు. నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం వలన తెదేపాకు చెందిన పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరిని కలసి తమ పంచాయతీ ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యను లిఖితపూర్వకముగా ఆమె దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన ఆమె వారి అభ్యర్థనను అర్థం చేసుకుని పెద్ద గెడ్డ గ్రామం నుండి కొమ్మంగి, కుడుపు సింగి, పెద్దూరు మీదుగా ఎర్ర బొమ్మల పంచాయతీ లోని ఎర్రబంద వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును తిప్పాలని ఆర్టీసీ అధికారులను కోరడం జరిగిందన్నారు. ఈ సమస్యపై స్పందించిన పాడేరు ఆర్టీసీ డిఎం ముందుగా రహదారి పరిస్థితిని అధ్యయనం చేసి ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించడం జరిగిందన్నారు. దాన్ని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అభిమానులు కొంతమంది ఆయన కృషి ఫలితంగా ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరించినట్లు వివిధ పత్రికలలో కథనాలు ప్రచురించడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఎన్నిసార్లు అభ్యర్థించిన అవ్వని పనిని ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అధికారుల చుట్టూ తిరిగి కష్టపడి ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించుకుంటే కొంతమంది వ్యక్తులు మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కృషి వలన ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ప్రచారం చేసుకోవడాన్ని తప్పు బట్టారు. ఈ అభిప్రాయాన్ని వెనక్కు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన నాయకులు, ఎర్ర బంధ, పెద్దూరు, కుడుపు సింగి, కొమ్మంగి గ్రామస్తులు పాల్గొన్నారు.

పల్లె పండుగలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర రాజవొమ్మంగి : పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం అమీనాబాద్ గ్రామంలో కటిల్ షెడ్ నిర్మాణానికి ఎంపిడిఓ యాదగిరీశ్వరావు సంకు స్థాపన చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజవొమ్మంగి మండలంలో కోటి పది లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు,అలాగే ఈ పనులు సంక్రాంతి లోగా పూర్తి చెయ్యాలని ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి, ఏపీఓ సురేష్, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

రామిరెడ్డి భౌతికకాయంకు సీతంశెట్టి నివాళులు

విశాలాంధ్ర-దేవీపట్నం : రంపచోడవరం నియోజకవర్గం దేవిపట్నం మండలం వెలగపల్లి గ్రామానికి చెందిన వి.రామన్నపాలెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీ.శే. బుదమల రామి రెడ్డి అనారోగ్యంతో గత రాత్రి మరణించారు. వారి భౌతికకాయంకు రంపచోడవరం మాజీ శాసన సభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వర్లు సోమవారం నాడు టిడిపి నాయకులుతో కలసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. మరిచెట్ల వెంకటేశ్వర రావు. మండల ప్రధాన కార్యదర్శి మట్టా మెహర్ బాబాగౌడ్ కోండ్ల చినకొండా రెడ్డి, ఎల్లేటి మోహన్, బసవ హరిశ్చంద్ర రెడ్డి మరియు గ్రామస్థులు ఉన్నారు.

జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలి : గిరిజన సంఘం నాయకులు ధర్నా

విశాలాంధ్ర-సీతంపేట : మండలంలో సోమవారం జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని, గిరిజన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గిరిజన సంఘం నాయకులు ఎం.తిరుపతి రావు, బి.అప్పారావు, ఎం.లక్ష్మణ రావు, పి. సాంబయ్య, బి.సాయి, జె.శ్రీరాములు స్థానిక సిపిఎం ఆఫీస్ నుంచి ఐటిడిఏ వరకు ర్యాలీ చేసుకుంటూ వెళ్లి ధర్నా చేశారు.ఐటిడిఏ పరిధిలో పెండింగ్లో ఉన్న రహదారులను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు, మెగా డీఎస్సీ కాకుండా గిరిజన ప్రాంతాల్లో షెడ్యూల్ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగులకు అనుకూలంగా డీఎస్సీ తీయాలని డిమాండ్ చేశారు, నాన్ షెడ్యూల్ ప్రాంతాలను షెడ్యూల్ ప్రాంతాలలో కలపాలని కోరారు, గిరిజన ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఐటీడీఏ అధికారులకు గిరిజన సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏర్పాటు సర్పంచ్ జీలకర్ర సుందరమ్మ, గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కొమరాడ : ఎంపిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. కొమరాడ కల్లి కోట గ్రామాలకు చెందిన విద్యార్థులు పవన్ కుమార్ ఇంటర్మీడియట్లు రెండవ సంవత్సరం ఎంపీసీ మరొక విద్యార్థి పండిత పవన్ కుమార్ ఫస్ట్ ఎంపీసీ వీరిద్దరూ ఈనెల 23వ తేదీన నెల్లూరులో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని సోమవారం డిఇఓ డి మంజుల వీణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అసత్మిక తనిఖీ చేశారు పలు రికార్డుల పరిశీలించి అలాగే రాష్ట్ర స్థాయి ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులు చదువులో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

2024 డీఎస్సీలో జీవో నెంబర్ 3 అమలుచేయాలి

కల్లేరు పీసా గ్రామ గ్రామస్థులు తీర్మానం

విశాలాంధ్ర-చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ చింతూరు మండలం కల్లేరు గ్రామపంచాయతీలో కల్లేరు గ్రామములో డిఈడి, బిఈడి చేసిన ఆదివాసీ అభ్యర్థులు తమ గ్రామంలోని ప్రజలతో కలిసి డీఎస్సీ 2024లో జీఓ నెంబర్ 3అమలు చేయకపోవడం వలన తమకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని. రాజకీయ పార్టీలకు అతీతంగా తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఈ సమావేశంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సోడే పొద్దయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కులను అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం ఐదో షెడ్యూల్ ప్రాంతాలలో ఆర్టికల్ 244 (1) ,పేరా 4 ప్రకారం ఉద్యోగ నియామకాలు శత శాతం ఆదివాసులకి ఇవ్వాలని ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ టి ఎసిఏపి తీర్మానం తేదీ 18 -06-2020 ప్రకారం ప్రత్యేక ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేసి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.పీసా చట్టం, 1/70 చట్టం, అమాలు అవుతున్న ప్రాంతాలలో, జీవో నెంబర్ 3కి వ్యతిరేకంగా స్థానిక ఆదివాసులకు రావలసిన ఉద్యోగాలు మైదాన ప్రాంత గిరిజనేరులకు షెడ్యూల్ ప్రాంతాలలో ఉద్యోగాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అలా చేస్తే ఆదివాసులు తమ పిల్లల కోసం గ్రామ స్థాయిలోనే ఉద్యమాన్ని ప్రారంభించి జి ఒ3 అమలు చేసే వరకు గ్రామ గ్రామాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. అలానే అన్ని ఏజెన్సీ ప్రాంతాల మండలాల్లో పార్టీలు అతీతంగా జి ఓ 3 అమాలు చేయాలని గ్రామ సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడే మురళి మాట్లాడుతూ నవంబర్ 15న బిర్సా ముండా జయంతి సందర్భంగా తులసిపాక గ్రామంలో గూడూరు, కొత్తపల్లి ,మోతుగూడెం చదలవాడ, గ్రామపంచాయతీ ప్రజలు, గ్రామ పెద్దలు, పూజారులకు కోయ పూర్బమ్ మూడో సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో ని గ్రామ పూజారులకు పెద్దలకు గౌరవ వేతనం పదివేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోడియం నారాయణ, కుంజా నారాయణ, సోడి రెడ్డి, బంధం రాజు, సోడి రాఘవయ్య, సోడి రాజు, సవలం కోటి, సోడి ప్రసాద్, సోడి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

విచారణ పూర్తి చేసాం... బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

పాడేరు డిసిహెచ్ఎస్ కృష్ణారావు

విశాలాంధ్ర-చింతపల్లి : అధికార దర్పంతో తమను వేధింపులకు గురి చేయడమే గాక కిందిస్థాయి ఉద్యోగులను చులకన భావంతో చూడడంతోపాటు అభం శుభం ఎరుగని తమను సరెండర్ చేసిన స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరిండెండెంట్ జి ప్రభావతిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆశాఖలో చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్న టి.రాజారావు, బి.వి.వి లక్ష్మిలు స్పందన కార్యక్రమంలో అల్లూరి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సోమవారం వారు స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ఆరోగ్య సమస్యల దృష్ట్యా సెలవు పై వెళ్లి సర్జరీ చేయించుకున్న తనను అనుచితంగా సరెండర్ చేశారని, సరెండర్ చేసిన విషయం కూడా డిసిహెచ్ఎస్ తనను అడగడం ద్వారా తనకు విషయం తెలిసిందని రాజారావు ఆరోపించారు. అదే క్రమంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తనను నిబంధనలకు వ్యతిరేకంగా బిల్స్ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని, కొనుగోలు (పర్చేజ్) చేయని వస్తువులకు సంబంధించి 29 వేల రూపాయల బిల్లు డ్రా చేయాలని తనపై ఒత్తిడి తెస్తున్నారని, అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా తెల్ల కాగితాలపై రాసి బిల్లులు చెల్లించమని చెబుతున్నారని, ఒకానొక సమయంలో తాను విధులు నిర్వర్తించేందుకు వీలుగా ఉన్న టేబుల్, కుర్చీలను తొలగించి తనను ఇబ్బంది పెట్టారని, గత్యంతరం లేని తాను సిస్టంను కింద పెట్టుకుని కింద కూర్చుని [illegible] నిర్వహించానని ఈ సందర్భంగా బివివి లక్ష్మి గుర్తు చేశారు. ఈ క్రమంలో విశాఖ డిసిహెచ్ఎస్ ఆదేశాల మేరకు పాడేరు ఇన్చార్జి డిసిహెచ్ఎస్ కృష్ణారావును విచారణకు ఆదేశించడంతో సోమవారం ఆయన చింతపల్లి ఆసుపత్రిలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ విచారణలో ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాలను, తీరు తెన్నులను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఉద్యోగులను సరెండర్ చేసే అధికారం లేకున్నప్పటికీ ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిండెండెంట్ జి ప్రభావతి రాజారావు, బివివీ లక్ష్మి లను సరెండర్ చేయడంపై విచారణకు రావడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో సూపరిండెండెంట్ ప్రభావతి, ఇతర సిబ్బంది మధ్య సమన్వయ లోపం కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయని గ్రహించడం జరిగిందన్నారు. సమన్వయ లోపం వలన ఆసుపత్రిలో పరిస్థితులన్నీ అవకతవకలుగా ఉన్నాయని, విచారణ చేసిన నివేదికను ఉన్నతాధికారులకు నివేదించి పరిస్థితులను చక్కదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన వివరించారు.

ఎరువుల షాపులపై నియంత్రణ కరువు

విశాలాంధ్ర-కూనవరం : గత ఐదేళ్లుగా ఎల్నినో ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తూ పంట చేతికందే సమయానికి రైతులు నష్టపోతున్నారని, రైతులు ఇబ్బందుల్లో ఉంటే మరోపక్క ఎరువుల పురుగుమందుల ధరలకు అదుపు లేకుండా పోతుందని వాటి ధరలను నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని భారతీయ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నోముల రామారావు, జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య, నోముల సత్యనారాయణ ఆరోపించారు. కూనవరంలో ఎరువుల ధరల వివరాల పట్టిక, స్టాక్ బోర్డు ప్రదర్శించడం లేదని, అధిక ధరలకు ఎరువులు అమ్ముతున్నారని, రైతులకు బిల్లులు ఇవ్వకుండా వ్యాపారం చేస్తున్నారని వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల రైతులు భారీగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతుకి బిల్లు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ అమ్మిన డీలర్ల షాపుల లైసెన్స్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ప్రజా ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి : జేసీ

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వచ్చిన వినతులను పరిశీలించే త్వరితగతన పరిష్కారం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి, సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలోఆమెతో పాటు డిఆర్ఓ జి.కేశవనాయుడు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వినికిడి యంత్రాల పంపిణీ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వచ్చిన వినతులను పరిశీలించి వికలాంగులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆమెతో పాటు డిఆర్ఓ జి.కేశవనాయుడు, వికలాంగ సంక్షేమ అధికారి పాల్గొని అందజేసినట్లు తెలిపారు.

జిల్లాలో 213 నీటి వినియోగదారుల సంఘాలు...
1560 ప్రాదేశిక ప్రాంతాలుగా విభజన : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో 213 నీటి వినియోగదారుల సంఘాలు, 1560 ప్రాదేశిక ప్రాంతాలుగా విభజించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని సాగునీటి వనరుల కింద ఉన్నటువంటి సాగునీటి సంఘాలకు నవంబర్ 21 నుంచి 29వ తేదీ వరకు వివిధ దశలలో ఎన్నికలు నిర్వహించుటకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలోని సాగునీటి వనరుల వివరాలను జిల్లా గెజిట్ నెం. 33/2024 ద్వారా ప్రచురించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పెద్దతరహా నీటిపారుదల వనరులు కింద తోటపల్లి జలాశయం వస్తుందని, ఇందులో నీటి వినియోగ దారుల సంఘాలు 22, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు 4, ప్రాజెక్ట్ కమిటీ ఒకటి ఉన్నట్లు చెప్పారు. మధ్య తరహా నీటిపారుదలలో భాగంగా నీటి వినియోగ దారుల సంఘాలు 25,ప్రాజెక్ట్ కమిటీలు 4,చిన్న నీటి పారుదల వనరుల్లో భాగంగా నీటి వినియోగ దారుల సంఘాలు 166 ఉన్నాయని వెరసి 213 నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నట్లు తెలిపారు. దీన్ని 1560 ప్రాదేశిక ప్రాంతాలుగా విభజించినట్లు కలెక్టర్ తెలిపారు.

పెసా చట్టం అభాసుపాలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

గిరిజన ప్రజా ప్రతినిధులకు తెలియకుండా గ్రామసభ

విశాలాంధ్ర-కూనవరం : కూనవరం పంచాయతీ అధికారుల అత్యుత్సాహం వలన గిరిజనుల పెసా చట్టం కూనవరంలో అభాసపాలైంది. పెసా చట్టం ప్రకారం కూనవరం మద్యం షాపు పై గ్రామ సభలో తీర్మానం చేయాల్సిందిగా కలెక్టర్ నుంచి వచ్చిన ఆదేశాలని పంచాయతీ అధికారులు తుంగలో తొక్కారు. ప్రస్తుతం అధికారం లో ఉన్న గిరిజన ప్రజా ప్రతినిధులకు గాని, గిరిజన ఎంపీపీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లు ఎవరికి సమాచారం ఇవ్వకుండా వాళ్ల హాజరుకాకుండానే పెస చట్టం ప్రకారం గ్రామసభను నిర్వహించిన సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంఘం నాయకులు కుంజా అనిల్ డిమాండ్ చేశారు. గిరిజనుల జనాభా ఎక్కువగా ఉన్నటువంటి టేకులబోరు లో దండోరా వేయించకుండా గ్రామ సభ నిర్వహించి తీర్మానం చేయడం గిరిజన సమాజాన్ని కించపరచడమేనని అన్నారు. రాజ్యాంగం కల్పించిన షెడ్యూల్ 5 పెసా చట్టం తమకు దైవం తో సమానమని, అలాంటి చట్టాన్ని అభాసుపాలు చేసిన సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెస చట్టం ప్రకారం గ్రామ సభ జరిగిందని తప్పుడు నివేదికను రూపొందించారని, తద్వారా కలెక్టర్ ను కూడా తప్పుదోవ పట్టించేందుకు సెక్రటరీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. గ్రామ సభలో కూనవరం గ్రామపంచాయతీ పరిధిలో మద్యం షాపు పెడుతున్నట్లు ప్రకటించి, తీర్మానం కాపీలో కూనవరంలో మద్యం షాప్ పెడుతున్నట్లు రాశారని ఇది గిరిజనులను మోసం చేయడం కాదా అని విమర్శించారు. టేకులబోరు లో జనావాసాలకు దూరంగా ఊరి చివర ఉన్నటువంటి మద్యం షాపు విషయంలో రాద్ధాంతం చేసి ప్రయోజనం పొందాలని చూస్తున్న సదరు అధికారులను విచారించి గ్రామసభ గిరిజన ప్రజల సమక్షంలో జరిగేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

దేశ జిడిపిలో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు కీలకం

విశాలాంధ్ర-పాడేరు : ఆంధ్రప్రదేశ్‌లోని పెట్టుబడిదారుల నుండి మ్యూచువల్ ఫండ్ కంపెనీలకు నిర్వహణ కింద ఉన్న ఆస్తులు సుమారుగా రూ. 89,000 కోట్లుగా ఉన్నాయని, ఇది రాష్ట్ర జిడిపిలో దాదాపు 5.8 శాతం అని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇండియా సీఈవో చలసాని వెంకట్ నాగేశ్వర్ తెలిపారు. రూ. 15.4 లక్షల కోట్లకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ సంఖ్య జాతీయ సగటు 19.7 శాతం కంటే గణనీయంగా తక్కువగా ఉంది, జాతీయ జీడీపీ రూ.340 లక్షల కోట్లకు మొత్తం ఏయు ఎం రూ. 67.05 లక్షల కోట్లు అన్నారు. వైజాగ్ అతిపెద్ద మ్యూచువల్ ఫండ్ పోర్ట్‌ఫోలియోను కలిగి ఉందనీ, రూ. 11,500 కోట్లు ఉందన్నారు. ప్రాధాన్యతల పరంగా, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారులు ఈక్విటీలకు మొగ్గు చూపారు, మొత్తం రూ. 65,320 కోట్ల పెట్టుబడులు, స్థిర ఆదాయ పథకాలు రూ. 15,000 కోట్లు, బ్యాలెన్స్‌డ్ ఫండ్‌లు రూ. 7,000 కోట్లు ఉన్నాయని చెప్పారు.

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
మంగళవారం 22, అక్టోబరు 2024

ఏ.ఎస్.డి.ఎస్. సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలకేంద్రం రేఖపల్లి ఏ.ఎస్.డి.ఎస్ సంస్థ, ఆధ్వర్యంలో మండల బీ.సి.కాలనీ నందు సోమవారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంను, మురుగు కాల్వలు, చేతి పంపుల వద్ద శ్రమదానం ద్వారా పరిశుభ్రం చేయుట నిర్వహించారు. మొత్తం 81 కుటుంబాలకు స్థానిక తహసీల్దారు వై.సరస్వతి, ఎం.పి.డి.ఓ శశిభూషణం చేతులమీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధినేత గాంధీబాబు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈప్రాంతంలో వరదల సమయంలో జీవనోపాధి లేకపోవడం వరదలు తగ్గిన తర్వాత అధిక వర్షాలు వలన సీజనల్ వ్యాధులు రావడం పరిశుభ్రంగా ఉండకపోవడం వలన అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని, అందువలన కాలనీ వాసులు పరిసరాలను పరిశుభ్రత పాటిస్తున్నందుకు పది కేజీల బియ్యం, మూడు కేజీల కందిపప్పు, బెడ్ షీట్స్, టవల్స్, దుప్పట్లుసు ఒక కిట్‌గా చేసి మొత్తం 81 కుటుంబాలకు 81 కిట్లను అందించడం జరిగిందని తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఏ.ఎస్.డి.ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి కేరాఫ్‌గా మన్యం విద్యాశాఖను మార్చేసిన ఉపాధ్యాయుడు

- అనధికార విధుల్లో అవినీతి జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడు
- ధరలు పట్టిక అచరిస్తేనే పని పూర్తి
- కాసుల వర్షం కురిపించక పోతే కాళ్ళ రిగేలా తిరగాల్సిందే
- జిల్లా విద్యాశాఖ కార్యాలయం-2గా ఉపాధ్యాయుడి ఇళ్లు
- ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు

విశాలాంధ్ర పార్వతీపురం/కురుపాం : శివుదాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదనే నానుడి నిజం చేస్తున్నారు. మన్యం జిల్లా విద్యాశాఖ అధికారులు. జిల్లా విద్యాశాఖలో అన్నీ తానై నడిపిస్తున్న శివునికి మరోపేరు గల ఉపాధ్యాయుడు. మన్యం జిల్లా విద్యాశాఖలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు పనులు, ఉపాధ్యాయులు సర్వీసు పనులు, బిళ్ళులు, అనుమతులు, కొనుగోలు, పంపిణీ పని ఏదైనా అతగాడు కనుసన్నల్లోనే. గతంలో ఈ ఉపాధ్యాయుడు అత్యుత్సాహం ప్రదర్శించీ సస్పెండ్ కూడా అయ్యాడు.. అయినా జిల్లా విద్యాశాఖను ఆయన వీడ లేదు... అవినీతి ఆరోపణలు ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధికారులు వదల్లేదు... దీనికి కారణం ఆయన అందరికీ అంకెలు సరిపెట్టడమే..." ఆయన రేటే సెపరేటు" ఈయనగారు సరిచేసిన అవినీతి అంకెలు గారిడీకీ అడ్డూ ఆపు లేకుండా పోయిందని మన్యం జిల్లా లోని వివిధ మండలాల్లో అధికారులు బహిరంగ ఆరోపణలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు కు పట్టడం లేదు. మరో కొసమెరుపు ఏమిటంటే సార్ చేసే అనధికార ఉద్యోగం లోనూ ఆఫీసు లో కంటే ఇంట్లో పెట్టిన దుఖానంలోనే అధిక సమయం ఉంటారు. మన్యం జిల్లా విద్యా శాఖ కార్యాలయం2గా మార్చేసారు. సచ్చితే వస్తారు... లేదంటే జిల్లా విద్యాశాఖ అధికారే అక్కడికే వెళ్లి అత్యధిక పనులు పూర్తి చేస్తున్నారు. సెప..'రేటు'గా... కూటమి ప్రభుత్వం పరిపాలన ప్రారంభం నుంచి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పారదర్శకత... అవినీతి రహిత సమాజం నిర్మిస్తామని ప్రకటన చేస్తుంటే... మన్యం జిల్లా విద్యాశాఖ అవినీతి చీడపీడల నిర్మూలనకు ముహూర్తం ఎప్పుడో అని అత్యధిక శాతం ఆ శాఖ ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు.. మరికొందరు మాత్రం ఏప్రభుత్వమైనా వసూళ్లు-చెల్లింపులు చేసే వారికి ప్రత్యేక హోదా ఉంటుందని బహిరంగంగా మాట్లాడు కోవటం గమనార్హం... అంతేకాకుండా విద్యాశాఖ పరిధిలో పలు యాజమాన్యాలు మహిళా ఉపాధ్యాయుల్ని మరోరకంగా వేదిస్తున్నాడని డిఈఓ దృష్టికి తీసుకుని వెళ్లిన ఇతగాడిని ఏమి అనడం లేదని కంటతడి పెట్టిన మహిళలు లేకపోలేదు ఇలాంటి అంకెలతో రంకెలేసే వారికి కూటమి ప్రభుత్వం వేటేస్తుందని వేచిచూడాలో... అవినీతి నిరోధక శాఖ అధికారుల్ని ఆశ్రయించాలో అంతుపట్టడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయ కార్యదర్శులు బదిలీలు తక్షణమే చేయాలి

విశాలాంధ్ర-సీతంపేట : పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసారం ఈ నెల 04-10-2024న ట్రాన్సుర్ ఆర్డర్స్ సచివాలయ కార్యదర్శులకు ఇచ్చియున్నారు. కానీ పాలకొండ నియోజకవర్గంలో గల నాలుగు మండలాల్లో ఇదివరకు పంచాయతీ కార్యదర్శులకు ఆరోజు నుండి ఈరోజు వరకు రిలీవింగ్ మరియు జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వలేదు. ఈ నియోజకవర్గంలో గల నాలుగు మండలాల పరిధిలోగల ఎంపీడీవోలు ప్రజా ప్రతినిధులు ఆదేశాలు మేరకు నిలిపివేయడం జరిగినది. దీని కారణముగా సచివాలయ ఉద్యోగులు మరియు కార్యదర్శులు నెలవారి జీతభత్యాలు పొందుటకు ఇబ్బందులు పడుతున్నారు. ఇందుమూలంగా సచివాలయ కార్యదర్శులు ట్రాన్సుర్ ఆర్డర్స్ ఇచ్చిన సచివాలయాల్లో పనిచేయాలో లేదా ప్రస్తుతం పని చేస్తున్న సచివాలయాల్లో పనిచేయాలో సందిగ్ధతిలో ఉన్నారు. దీనికి గల కారకులైన ఈ నాలుగు మండలాల ఎంపీడీవోల పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిలుపు వేయబడిన ట్రాన్సుర్ ఆర్డర్స్ ను తక్షణమే అమలుపరిచే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని గిరిజన ప్రజా సమైక్య సంఘము తరపునుండి ప్రభుత్వానికి గిరిజన ప్రజా సమైక్య సంఘం నాయకులు సవర మోహన్ పాల్ పెదరామ సర్పంచ్ తిరుపతిరావు తదితరులు సోమవారం ఐటీడీఏ ప్రజావేదిక కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందించారు.

గ్రామసభ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలను పరిశీలన

విశాలాంధ్ర-హుకుంపేట : మండలంలోని మెరక చింత పంచాయితీ కేంద్రంలోని నాంది ఫౌండేషన్ ప్యాక్స్ సొసైటీ గ్రామసభ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలను సోమవారం స్థానికలు, మండల ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. వారి ఈసందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టాలంటే, పీసా చట్టం ప్రకారంగా గ్రామసభ తీర్మానాలు అనుమతులతో పాటు పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం, పంచాయితీ అప్రూవల్ తప్పనిసరిగా అనుమ తులు తీసుకోవాలని వైస్ ఎంపీపీ సుడిపల్లి కొండలరావు, స్థానిక నాయకులు వెంకటరావు, నైని సత్తిబాబులు డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరి అనుమతులు లేకుండా నే శాశ్వత నిర్మణాలు నాంది ఫౌండేషన్ చేపట్టడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఏజెన్సీ లో కాఫీ రైతులు, నిరుద్యోగులకు,ప్రజలకు మేలు చేద్దామనే ఆలోచన ఉంటే చట్ట ప్రకారం అనుమతులు పొందాలని, వారు న్నారు. ఎటు వంటి అనుమ తులు పొందకుండా నే పనులు ప్రారంభించడం లో ఏదో మోసం దాగుందని వారు అనుమా నం వ్యక్తం చేశారు. తక్షణమే పంచా యతీ నుండి ఎటువంటి అనుమతి పొందని నాంది ఫౌండే షన్ పై నోటీసు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్య దర్శి వలసనైని లక్ష్మణ్ రావు,టిడిపి అరకు నియో జకవర్గం ఎస్‌టిసెల్ అధికార ప్రతినిధి పట్టేబోయిన శంకర్ నాయుడు, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు తామర్ల సుబ్బారావు, మండల నాయకులు వలసనైని బాలన్న,వైస్ సర్పంచ్ నైని బొంజుబాబు, మాజీ సర్పంచ్ పూజారి రమణ బాబు, వార్డు సభ్యులు వలసనైని సింహాచలం, రైతులు గెమ్మెలి ఈశ్వర్ రావు, బాకూరు సత్య నారాయణ రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

31లోగా మాజీ సైనికుల సంక్షేమానికి సలహాలు ఇవ్వండి

జిల్లా సైనిక సంక్షేమాధికారి కృష్ణారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : జిల్లాలోని మాజీ సైనికులు, వితంతు మాజీ సైనికుల సంక్షేమం కొరకు తగిన సూచనలు, సలహాలను ఈనెల 31వ తేదీలోగా తమకు అందజేయాలని విజయనగరం జిల్లా సైనిక సంక్షేమాధికారి ఎం.కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. మాజీ సైనికులు, వితంతు మాజీ సైనికుల సమస్యల సత్వర పరిష్కారం కొరకు వచ్చే నెల మొదటి వారంలో పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా సైనిక బోర్డు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. కావున జిల్లా సైనిక బోర్డు, పార్వతీ పురం మన్యం ఉపాధ్యక్షులు, సభ్యులు, మాజీ సైనిక సంక్షేమ సంఘాల సభ్యులు తమ సూచనలు, సలహాలను జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం, విజయనగరం వారికి ఈనెల 31లోగా లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని అన్నారు. లేదా 86888 17946 నెంబరుకు వాట్సాప్ చేయాలన్నారు.

వయో వృద్ధులకు సాలువాలు పంపిణీ

విశాలాంధ్ర-హుకుంపేట : మండల పరిధిలోగల జీ కే మండ, అడ్డుమండ పంచాయితీలలోని వయో వృద్ధులకు, సాలువాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించ మని వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, నిక్కుల పాపా రావు,రత్న కుమారి దంపతు లు, సీపీఎం జిల్లా మహిళ నాయకురాలు సొంటేన హైమావతిలు తెలిపారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ, మహిళ నాయకురాలు వారు మాట్లాతూ సీపీఎం పార్టీ, కమ్యూనిస్టు అభిమాని, బీహెచ్‌పీవీ రిటైర్డ్ ఎంప్లాయ్ నిక్కుల పాపా రావు, రత్న కుమారి దంపతుల కుమారుడు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసిస్టెంట్ మేనేజర్ నిక్కుల అనిల్‌కుమార్ పెళ్లి శుభాకార్యం త్వరలో జరగనున్న శుభ సందర్భంగా సోమవారం 25 మందికి సాల్వులు పంపిణీ కార్యక్రమం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరుపుట్టు మాజీ సర్పంచ్ సూడిపల్లి లక్ష్మీ ప్రమీల,సీపీఎం పార్టీ మండల నాయకులు తమార్బ అప్పల కొండ పడాల్, వార్డు మెంబర్ కొర్ర అప్పారావు,వృద్ధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ బిల్లులు చెల్లించాలి : సర్పంచ్ సుబ్బారావు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: కితలంగి పంచాయతీ పరిశీల రోడ్డు సంపంగి గెడ్డ వద్ద వంతెన నిర్మించిన కాంట్రాక్టర్లకు బిల్లులు తక్షణమే చెల్లించాలని ఆ పంచాయతీ సర్పంచ్ ఒ.సుబ్బారావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వంతెన నిర్మాణ పనులు ప్రారంభించి సుమారు ఏడాది గడుస్తున్న ఇప్పటికీ బిల్లు చెల్లించకపోవ దంతో నిర్మాణ పనులు సగం వరకే జరిగాయని చెప్పారు. నిర్మాణం జరిగిన పనులకు సంబంధించి బిల్లులు కాంట్రాక్టర్లకు చెల్లిస్తే పూర్తి స్థాయిలో వంతెన నిర్మాణం జరుగుతుందని ఆయన చెప్పారు. సంపంగి గడ్డ వంతెన నిర్మాణం పూర్తి దశలో జరిగితే గిరిజనులకు రాకపోకలకు సౌకర్యం ఉంటుందన్నారు. వంతెన నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్కు సకాలంలో బిల్లులు అందక బ్రిడ్జి నిర్మాణ పనులు మధ్యలో నిలిపేసారని సర్పంచ్ ప్రభుత్వ యంత్రంగం వెంటనే స్పందించి కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తద్వారా గిరిజనులకు రహదారి సౌకర్యం కల్పించే విధంగా దోవ ధపడుతుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

డ్రాప్ అవుట్ విద్యార్థి నవీన్ ఆశ్రమ స్కూల్లో చేరిక

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా తోటపల్లి(మొ ద్దులగుడెం) గ్రామనికి చెందిన మడకం నవీన్ వాళ్ళ తల్లి దండ్రులకు విద్య పట్ల అవగాహన లేకపోవడం వలన 5వ తరగతి పూర్తి అయినా విద్యార్థి కాలిగా (డ్రాప్ అవుట్) ఉండటం చూసిన స్థానిక ఉపాధ్యాయుడు బాబు, రాజుపేట సచివాలయం వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ రాము ,నవీన్ తల్లిదండ్రులకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి ప్రత్యేక చొరవతో పక్క మండలం (కూనవరం)రేపాక ఆశ్రమ పాఠశాలలో నవీన్ నుపై తరగతికి జాయిన్ చెయ్యడం జరిగింది.

ఐటీడీఏ పాలకవర్గ సమావేశాలు నిర్వహించాలి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: రాష్ట్రవ్యాప్తంగానున్న ఐటీడీఏల్లో వెంటనే పాలకవర్గ సమావేశాలు నిర్వహించి అందులో జీవో నెంబర్ 3 పై చర్చ చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పి. చిన్నస్వామి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్చించేందుకుగాను ప్రతి మూడు నెలలకోసారి ఐటీడీఏ పాలక వర్గ సమావేశం నిర్వహించాల్సి ఉంది. అయితే సంవత్సరాలు గడుస్తున్న పాలకవర్గ సమావేశాలు నిర్వహించపోవడం. ప్రస్తుతం ప్రధానంగా జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించే విధంగా పాలకవర్గ సమావేశంలో చర్చించి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు. గిరిజన ప్రాంతంలో 1/70 భూ బదలాయింపు చట్టానికి వ్యతిరేకంగా గిరిజన నేతలు నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను వెంటనే నిలుపుదల చేయాలని, ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో హెల్త్ వాలంటీర్లను నియమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ టి సోమేశ్వరరావు, గానన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

విశాలాంధ్ర-చింతూరు : చింతూరులో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరులైన పోలీస్‌లకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం భాస్కర విద్యానికేతన్ విద్యార్థులతో చింతూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ, తెల్లం దుర్గాప్రసాద్ ఎస్ఐ పోలీస్ సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది, భాస్కర్ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరం : త్యాగానికి అర్థం పోలీస్ అని ఎస్సై డి.భూషణం అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో శాంతిభద్రతలను కాపాడే విషయంలో పోలీస్ తన ప్రాణాన్నైనా లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తారన్నారు. అటువంటి అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరో రాదన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన గంగవరం లో జూనియర్ కాలేజీ, ఉన్నత పాఠశాలల విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. అలాగే వై జంక్షన్ లో మానవహారం నిర్వహించి విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకు వాళ్లు నడిపించారు, వీరులైన పోలీసులకు జోహార్లు అర్పించారు. ఏఎస్ఐ రజాక్, పోలీస్ సిబ్బంది, ఏ ఆర్ సిబ్బంది పాఠశాల విద్యార్థులు, ఆటో యూనియన్ నాయకులుపాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా యువత శ్రమదానం

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని నీలకంఠాపురం పంచాయతీలో గల దండుసుర గ్రామ యువత నరేష్, తేజేశ్వరరావు, సూరయ్య తది తరులు నీలకంఠాపురం ఘాట్ రోడ్ నుండి దండుసుర గ్రామం వరకు ఇరువైపులు ఉన్న జంగిల్ ను సోమవారం మధ్యాహ్నం తొలగించారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ దండుసుర పాఠశాల ఉపాధ్యాయుడు బి. శంకర్రావు , మరియు ఫీల్డ్ అసిస్టెంట్ పోతయ్య ప్రోత్సాహంతో రహదారికి ఇరువైపులు ఉన్న మొక్కలు తొలగించామని ఇరువైపులు ఎక్కువగా మొక్కలు రోడ్డు పైకి రావడం వల్ల ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించగా ప్రమాదాలు జరిగుతున్నాయని , అయినా అధికారులు పట్టించుకోకపోవడం వలన తామే స్వచ్ఛందంగా మొక్కలను తొలగించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత అందరూ పాల్గొన్నారు.

తుఫానుపట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా అధికారులను ఆదేశించిన జేసీ

విశాలాంధ్ర-పార్వతీపురం : ఉత్తరాంధ్రలో తుఫాను నేపథ్యంలో ఈనెల 23నుండి 26వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమం అనంతరం ఈమేరకు ఆమె ఆదేశాలు జారీచేశారు. అధికారులు ప్రధాన కేంద్రంలోనే అందుబాటులో ఉండాలని, ఎవరికీ ఎటువంటి సెలవులు మంజూరు కాబడవని ఆమె స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అనుమతితో మాత్రమే ప్రధాన కేంద్రం విడిచివెళ్లాలన్నారు. ముఖ్యంగా రెవిన్యూ, నీటి పారుదల, గ్రామీణ నీటిసరఫరా, వైద్య ఆరోగ్యం, పంచాయతీ, డ్వామా, వ్యవసాయం -అనుబంధ శాఖలు, పోలీస్ తదితర శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవ నాయుడు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖ పల్లి గ్రామానికి చెందిన పట్టేల సీతయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇటీవల మరణించారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నాగులపల్లి ధనలక్ష్మి సోమవారం రేకపల్లి గ్రామాన్ని చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, వారికి అండగా ఉంటామని ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల ప్రెసిడెంట్ మాదిరెడ్డి సత్తిబాబు, సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య, వైస్ మండల ప్రెసిడెంట్ చిక్కాల బాలు, జే సి ఎస్ మండల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, ముత్యాల గౌతమ్, వెంగళరావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

న్యాయమూర్తి: సౌమ్య జోస్పిన్

విశాలాంధ్ర-కురుపాం : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని న్యాయమూర్తి పి.సౌమ్య జోస్పిన్ ఆదేశించారు. సోమవారం కురుపాంలోగల గిరిజన సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలను న్యాయమూర్తి పి.సౌమ్య జోస్పిన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో పారిశుధ్యం, వంటగది, స్టాక్ రూంలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాల పరిశరాలు, మరుగుదొడ్లు, వంటగది పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూతో క్రమం తప్పకుండ పౌష్టికాహారం అందించాలని సూచించారు.